క్లుప్తంగా

బాధితులకు చెక్కులు అందజేత



చెక్కు అందిస్తున్న కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా

సిరిసిల్ల: అనారోగ్యంతో బాధపడుతున్న వారికి తక్షణ ఆర్థిక తోడ్పాటును అందించారు జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా. జిల్లాలోని తంగళ్లపల్లి మండలానికి చెందిన కంసాని మహేశ్ కూతురు సమంత కొన్నాళ్లుగా బోన్ కేన్సర్‌తో బాధ పడుతోంది. చికిత్స కోసం చేతిలో డబ్బుల్లేక ఇబ్బంది పడుతున్నాడు. మండలంలోని గాలిపల్లికి చెందిన గోపగాని వీరస్వామి గౌడ్ భార్య కాలేయ సంబంధ వ్యాధితో బాధపడుతోంది. బాధితులు తమ పరిస్థితిని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, కలెక్టర్‌కు విన్నవించారు. దీనికి స్పందించిన వారు తక్షణసాయంగా కంసాని మహేశ్‌కు లక్ష, గోపగాని వీరస్వామికి రూ. 50వేలు మంజూరు చేశారు. సంబంధిత చెక్కులను బాధితులకు అందజేశారు.

'ఆది'ని విమర్శిస్తే సహించం



మాట్లాడుతున్న ప్రవీణ్

వేములవాడరూరల్: బీఆర్ఎస్ పార్టీ నాయకులు వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌ను విమర్శిస్తే తగిన గుణపాఠం చెబుతామని రూరల్ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రోమాల ప్రవీణ్ హెచ్చరించారు. వేములవాడ రూరల్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. పదేళ్ల బీఆర్ఎస్ అధికారంలోకి ఉండి నాలుగు సార్లు రుణమాఫీ చేస్తే తీసుకున్న అప్పు మిత్తి కిందికే పోయిందన్నారు. ఇప్పటికైనా బీఆర్ఎస్ నాయకులు ఆరోపణలు మాని కాంగ్రెస్ చేపడుతున్న అభివృద్ధి పనులకు సహకరించాలన్నారు. సమావేశంలో ఎస్సీసెల్ మండల అధ్యక్షుడు రమేశ్, రాధాకృష్ణ, సల్ల సురేశ్, సామల్ల రాజు, కమలాకర్, వినోద్, విష్ణు, ప్రశాంత్, రజనీ తదితరులున్నారు.

'పది' పరీక్ష ఫీజు చెల్లింపునకు 22 వరకు గడువు

సిరిసిల్ల ఎడ్యుకేషన్: జిల్లాలో పదోతరగతి విద్యార్థుల పరీక్ష ఫీజు చెల్లించేందుకు ఈనెల 22 వరకు గడువు ఉందని జిల్లా విద్యాధికారి జగన్మోహన్‌రెడ్డి బుధవారం తెలిపారు. ఒక్కో విద్యార్థి అపరాధ రుసుం రూ.వెయ్యితోపాటు చెల్లించేందుకు అవకాశం ఉన్నట్లు వివరించారు. రెగ్యులర్ విద్యార్థులు పరీక్ష ఫీజు చెల్లించేందుకు ప్రధానోపాధ్యాయులు కృషి చేయాలని కోరారు.

నిధులు మంజూరు

సాక్షి స్పందన

ఎల్లారెడ్డిపేట: నారాయణపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శిథిలావస్థలో ఉన్న అదనపు తరగతి గదుల నిర్మాణానికి ప్రభుత్వం రూ. 9లక్షలు మంజూరు చేసింది. శిథిలావస్థలో ఉన్న తరగతి గదుల్లో విద్యార్థులు భయం భయంగా విద్యాభ్యాసం చేస్తున్నట్లు బుధవారం 'సాక్షి'లో వచ్చిన కథనంపై విద్యాశాఖ అధికారులు, కాంగ్రెస్ నాయకులు స్పందించారు. ఈ విషయం జిల్లా విద్యాశాఖ అధికారితో పాటు కాంగ్రెస్ నియోజకవర్గం ఇంచార్జి కేకే మహేందర్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా తరగతి గదుల నిర్మాణాలకు రూ.9లక్షలు మంజూరు చేసినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చంద్రశేఖర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య తెలిపారు. నిధులు రాగానే పనులు చేపడుతామన్నారు.

ఉచిత వైద్య శిబిరం

ఎల్లారెడ్డిపేట: అల్మాస్‌పూర్ కస్తూర్బా గాంధీ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు బుధవారం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసి వైద్య పరీక్షలు నిర్వహించారు. హాస్టల్‌లోని 184 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. జ్వరంతో బాధపడుతున్న 8మందికి రక్త, మూత్ర పరీక్షలు చేశారు. మండల వైద్యాధికారిణి సారియా అంజుమ్, పాఠశాల ప్రత్యేకాధికారిణి అజంతా, హెల్త్ సూపర్‌వైజర్ పద్మ, హెల్త్ అసిస్టెంట్ బాబు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

రెగ్యులరైజ్ చేయాలి

ముస్తాబాద్ : గ్రామీణ నీటి సరఫరాలో పనిచేస్తున్న కార్మికులను రెగ్యులరైజ్ చేసి ఆదుకోవాలని కార్మికులు అధికారులకు బుధవారం విజ్ఞప్తి చేశారు. ఎన్నో ఏళ్లుగా పంచాయతీల్లో తక్కువ వేతనాలకు పని చేస్తున్నామని పేర్కొన్నారు. 010 పద్దు ద్వారా వేతనాలు ఇవ్వాలని కోరారు. పంప్ ఆపరేటర్లుగా, పంప్‌మెన్లుగా పనిచేస్తున్న తమకు రూ.26,500 వేతనం ఇవ్వాలన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలన్నారు. పోష రాములు, రాజు, లక్ష్మణ్, రాజు, తదితరులున్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

ఇల్లంతకుంట : మండలకేంద్రంలోని హైస్కూల్‌లో పీఆర్‌టీయూ క్యాలెండర్, డైరీని మండల విద్యాధికారి శ్రీనివాస్ గౌడ్ ఆవిష్కరించారు. ప్రధానోపాధ్యాయురాలు ప్రేమలత, మండల పీఆర్‌టీయూ సంఘం అధ్యక్షుడు ఐరెడ్డి ప్రదీప్ రెడ్డి, తదితరులున్నారు.

ఏళ్లుగా సమస్యలు.. పరిష్కారమెప్పుడో ?

- మండలకేంద్రంలో పేరుకుపోయిన సమస్యలు
- ఇబ్బంది పడుతున్న ఆయా గ్రామాల ప్రజలు
- వెంటనే పరిష్కరించాలని డిమాండ్



ఈ చిత్రంలో కనిపిస్తున్నది కోనరావుపేట మండలకేంద్రంలోని ప్రధాన రహదారి. ఇరుకుగా ఉన్న ఈ దారిగుండా ఎగ్లాస్‌పూర్‌కు ఆర్టీసీ బస్సుకూడా వెళ్తుంది. ఒకసారి బస్సు వెళితే మరో వాహనం వెళ్లలేని పరిస్థితి ఏర్పడుతోంది. ప్రధాన రహదారి చిన్నగా ఉండడంతో రవాణాకు గత కొన్నేళ్లుగా సమస్యలు ఎదురవుతున్నా పరిష్కారానికి నోచుకోవడం లేదు. మండలకేంద్రం సమస్యలకు నిలయంగా మారుతోంది. మండలకేంద్రానికి రోజూ వివిధ గ్రామాల నుంచి ప్రజలు అధికసంఖ్యలో వస్తుంటారు. గ్రామంలో సరైన సౌకర్యాలు లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. గత కొన్నేళ్లనుంచి సమస్యలు పేరుకుపోతున్నాయి.



కోనరావుపేటలో అసంపూర్తిగా ఆడిటోరియం

కోనరావుపేట: మండలకేంద్రంలో సమస్యలు తిష్టవేశాయి. ఏళ్లుగా పరిష్కరించకపోవడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. రవాణాసౌకర్యం, వంతెన నిర్మాణాలు, పారిశుధ్యం సమస్యతో అవస్థలు పడుతున్నారు. సంబంధిత అధికారులు సమస్యలను ఎప్పుడు పరిష్కరిస్తారో.. ఎప్పుడు తమ ఇబ్బందులు తొలగుతాయోనని ప్రజలు ఎదురు చూస్తున్నారు.

అమలుకాని రోడ్ల విస్తరణ

- కోనరావుపేట బస్టాండ్ నుంచి గోదాం వరకు రోడ్డును 50 ఫీట్లుగా మార్చాలని గత పంచాయతీ పాలకులు తీర్మానించారు. కానీ ఇప్పటి వరకు కాలేదు.
- బస్టాండ్ నుంచి పశువుల ఆస్పత్రి వరకు 40 ఫీట్ల రోడ్డును చేయాలని కొన్నేళ్ల క్రితమే నిర్ణయించారు.
- అంకంపేట చౌరస్తా నుంచి నిమ్మపల్లి రోడ్డును 30 ఫీట్లుగా, బస్టాండ్ నుంచి వయా పాత బ్యాంక్ నుంచి అంబేడ్కర్ విగ్రహం వరకు 40 ఫీట్లుగా మార్చాలని గతంలోనే తీర్మానించినా పనులు జరగడం లేదు.

ప్రారంభించినా పూర్తికాని పనులు

- కోనరావుపేట మండలకేంద్రంలో బైపాస్‌రోడ్డులో వంతెన నిర్మాణం కోసం రూ.35 లక్షలతో కొన్నేళ్ల క్రితం అప్పటి ఎమ్మెల్యే రమేశ్‌బాబు పనులు ప్రారంభించినా పనులు కావడం లేదు.
- ఆరోగ్యకేంద్రం పక్కన రూ.45 లక్షలతో ఆడిటోరియం పనులు మొదలుపెట్టి ఏళ్లు గడుస్తున్నా ఇప్పటివరకు పనులు పూర్తికాలేదు.
- బస్టాండ్ వద్ద నిర్మించిన వంతెనకు ఇరుపక్కల సైడ్‌బర్మ్ పోయలేదు.

పరిష్కారం కాని సమస్యలెన్నో..

- కోనరావుపేటలో ప్రధాన రహదారిపై సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయాలని గత కొన్నేళ్లుగా డిమాండ్ ఉన్నా అమలుకు నోచుకోవడం లేదు.
- మండలకేంద్రంలో గురువారం జరిగే వారసంతలో ఎలాంటి వసతులు లేవు.
- గిరిజన ఆశ్రమ పాఠశాలకు, ఐకేపీ భవనానికి ఇప్పటికీ సరైన రోడ్డు లేదు.
- కోనరావుపేట గ్రామం లోపలికి బస్సు రాకపోవడంతో వృద్ధులు, వికలాంగులు ఇబ్బందులు పడుతున్నారు.

ఇబ్బంది పడుతున్నాం



కోనరావుపేటలో ప్రధాన రహదారి మట్టితో నిండిపోతుంది. వాహనాల రాకపోకలతో దుకాణంలోకి మొత్తం దుమ్ము, ధూళి చేరుతోంది. వర్షాకాలంలో బురదమయంగా మారి, మిగతా సమయాల్లో దుమ్ముతో నిండిపోతుంది. ఏడాది పొడవునా ఇబ్బందులు పడుతున్నాం. పాలకులు రహదారి పనులు పూర్తి చేయిస్తే ఇబ్బందులు తొలగుతాయి.

– బొమ్మరాజు, కోనరావుపేట

సమస్యలు పరిష్కరించాలి



మండలకేంద్రంలో ఏళ్లుగా ఎన్నో సమస్యలున్నాయి. రహదారుల నిర్మాణాలకు ప్రతిపాదనలు తయారు చేసి ఏళ్లు గడుస్తున్నాయి. కానీ పనులకు మాత్రం మోక్షం కలుగడం లేదు. గాంధీ విగ్రహం వద్ద ఇప్పటివరకు బస్సు రావడంలేదు. అధికారులు స్పందించి సమస్యలు పరిష్కరించాలి.

– మాందాల శ్రీనివాస్, కోనరావుపేట



ముస్తాబాద్: ముస్తాబాద్–కామారెడ్డి ప్రధాన రహదారిపై ముస్తాబాద్ శివారులో బుగ్గవాగుపై ఇరుకు వంతెన ప్రమాదకరంగా ఉంది. ఈ రూట్‌లో ట్రాఫిక్ పెరిగిపోయింది. లో లెవెల్ వంతెనతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికే పలు వాహనాలు ప్రమాదాలకు గురయ్యాయి. ఈ రహదారిలో వాహనాలు వేగంగా వచ్చి, బుగ్గవాగు వంతెనపై ప్రమాదాలకు గురవుతున్నాయి. ఆర్అండ్‌బీ అధికారులు హైలెవెల్ వంతెన నిర్మించాలని ప్రజలు కోరుతున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి :
నాగరాజు, డీఈఈ ఆర్అండ్‌బీ, సెల్‌నెంబర్: 9440818420.

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటినుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 9440243048, 9705346626

యువత జాతీయస్థాయి క్రీడల్లో రాణించాలి

- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న విప్ ఆది శ్రీనివాస్, ఎస్పీ అఖిల్ మహాజన్

రుద్రంగి: గ్రామీణ యువత చదువుతో పాటు క్రీడలపై దృష్టిసారించి జాతీయ స్థాయి క్రీడల్లో రాణించాలని, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ పేర్కొన్నారు. బుధవారం మండలంలోని మానాలలో జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వాలీబాల్ టోర్నమెంట్‌ను రాష్ట్ర సహకార యూనియన్ చైర్మన్ మానాల మోహన్‌రెడ్డి, వేములవాడ ఏఎస్పీ శేషాద్రిని రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా విప్ మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణే కాకుండా, ఏదైనా సమస్య వస్తే ప్రజలకు మేమున్నాం అనే భరోసా కల్పించేందుకు జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో వినూత్న కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు. యువత చెడు వ్యసనాలకు బానిస కాకుండా చదువు, క్రీడలపై దృష్టిసారించాలన్నారు. ఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లాడుతూ మానాల, గిరిజన తండాలను తరచూ సందర్శిస్తూ ఇటీవలే జిల్లా పోలీస్ ఆధ్వర్యంలో మెగా ఉచిత వైద్యశిబిరం ఏర్పాటు చేసి వైద్యసేవలు అందించినట్లు తెలిపారు. పోటీల్లో ప్రథమ స్థానంలో నిలిచిన రుద్రంగి స్పోర్ట్స్ క్లబ్ టీంకు రూ.4 వేలు, ద్వితీయ స్థానంలో బడితండా జట్టుకు రూ. 2 వేలు నగదుతో పాటు బహుమతులను వేములవాడ ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి అందజేశారు. రుద్రంగి మార్కెట్ కమిటీ చైర్మన్ చెలుకల తిరుపతి, చందుర్తి సీఐ వెంకటేశ్వర్లు, ఎస్సై సిరిసిల్ల అశోక్, ఎస్సై అంజయ్య, నాయకులు, క్రీడాకారులు, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

కేటీఆర్‌ను ఎదుర్కోలేకే అక్రమ కేసులు



మాట్లాడుతున్న కంచర్ల రవిగౌడ్

సిరిసిల్లకల్చరల్: ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలుచేయాలని ప్రశ్నిస్తున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్‌ను కట్టడి చేసేందుకు అక్రమ కేసులు బనాయిస్తున్నారని బీఆర్ఎస్ నాయకుడు కంచర్ల రవిగౌడ్ ఆరోపించారు. బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో హామీలను తుంగలో తొక్కారన్నారు. తెలంగాణను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన ఘనత బీఆర్ఎస్‌దేనన్నారు. కేటీఆర్‌పై ఎన్ని కేసులు పెట్టినా కడిగిన ముత్యంలా ఆయన బయటకు వస్తారన్నారు. ఇప్పటికైనా సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీలను అమలుచేయాలని కోరారు. పాలన తీరును ప్రజలు గమనిస్తున్నారని, బీఆర్ఎస్ ప్రజల పక్షాన నిలబడుతుందని గుర్తించాలన్నారు. సమావేశంలో జిల్లా నాయకులు మట్టె శ్రీనివాస్, మగ్గం అనిల్‌గౌడ్, కోఎడం వెంకటేశ్, ముదాం సాయి, కోడి రోహిత్ సింగ్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం



ఇల్లంతకుంట : రాష్ట్ర బీజేపీ కార్యాలయంపై కాంగ్రెస్ కార్యకర్తలు దాడిచేసి ధ్వంసం చేయడాన్ని నిరసిస్తూ మండల బీజేపీ కార్యకర్తలు ఇల్లంతకుంట బస్టాండ్ ఆవరణలో ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. బీజేపీ కార్యాలయంపై దాడి చేసిన కార్యకర్తలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇక్కడ బీజేపీ సీనియర్ నాయకులు మేకల మల్లేశం, పార్టీ ప్రధాన కార్యదర్శి తిప్పారపు శ్రవణ్ కుమార్, మండల యువమోర్చా అధ్యక్షుడు వజ్జ పెల్లి శ్రీకాంత్, జిల్లా దళితమోర్చా ప్రధాన కార్యదర్శి మామిడి హరీశ్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమానికి పెద్దపీట



కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేస్తున్న నాయకులు

ఎల్లారెడ్డిపేట: కల్యాణలక్ష్మి పథకం పేదింటి ఆడబిడ్డలకు వరంగా మారిందని ఏఎంసీ చైర్మన్ సాబేరా బేగం అన్నారు. మండల కేంద్రంలోని లక్ష్మి మల్లారెడ్డి ఫంక్షన్ హాల్‌లో బుధవారం మండలంలోని పలుగ్రామాలకు చెందిన లబ్ధిదారులకు రూ. 1.41కోట్ల చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి పెద్దపీట వేస్తుందన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మన్ గుండాడి రాంరెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి, సెస్ డైరెక్టర్ వరుస కృష్ణహరి, సింగిల్‌విండో వైస్ చైర్మన్ బుగ్గ కృష్ణమూర్తి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య, పార్టీ మండల అధ్యక్షుడు సద్ది లక్ష్మారెడ్డి, నాయకులు సాహెబ్, గౌస్, బాబు, బుచ్చాగౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, బండారి బాల్‌రెడ్డి, తహసీల్దార్ రామచంద్రం, లబ్ధిదారులు పాల్గొన్నారు.

యాసంగికి మల్లన్నసాగర్ నీరు

- విడుదలకు మంత్రి పొన్నం సుముఖత
- కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్

ముస్తాబాద్: యాసంగి సాగుకు మల్లన్నసాగర్ నుంచి నీటిని విడుదల చేయించేందుకు రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌తో చర్చించామని కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దిగారి శ్రీనివాస్ తెలిపారు. మంత్రి పొన్నం ప్రభాకర్‌కు ఈమేరకు వినతిపత్రం సమర్పించినట్లు పేర్కొన్నారు. ముస్తాబాద్ మండలంలో యాసంగి సాగుకు రైతులకు నీటి ఇబ్బందులు తలెత్తకుండా మంత్రి పొన్నంను కలిసి విన్నవించినట్లు చెప్పారు. మల్లన్నసాగర్ నుంచి మోహినికుంట, మద్దికుంట, చీకోడు గ్రామాల వరకు ఉన్న కెనాల్‌కు నీటిని విడుదల చేయాలని కోరినట్లు వివరించారు. అక్కడి నుంచి ముస్తాబాద్ పెద్ద చెరువు, గూడెం, పోతుగల్ చెరువులకు నీరు వస్తుందన్నారు. ఈమేరకు భారీ నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి మంత్రి ప్రభాకర్ లేఖ రాశారన్నారు. త్వరలో మల్లన్నసాగర్ నీరు ముస్తాబాద్ మండలానికి వస్తుందని, రైతులు ఆందోళన చెందవద్దని కోరారు.

పంటల వివరాలు నమోదు

బోయినపల్లి: మండలంలోని తడగొండలో ఏఈవో జి. శ్రీదేవి ఆధ్వర్యంలో బుధవారం రైతుల పంటల నమోదు చేశారు. పంటల నమోదులో పలువురు రైతులు తాము వేసిన పంటల వివరాలు తెలిపారు.

బైక్ అదుపుతప్పి యువకుడు మృతి



మణితేజ (ఫైల్)

తంగళ్లపల్లి: ద్విచక్రవాహనం అదుపుతప్పి కరెంట్ పోల్‌కు ఢీకొనడంతో ఓ యువకుడు మృతిచెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండెపల్లి గ్రామానికి చెందిన సురకాని మణితేజ (23) మంగళవారం రాత్రి తంగళ్లపల్లి వైపు ద్విచక్రవాహనంపై వెళ్తుండగా రాజా ప్రఫుల్లా రెడ్డి ఫంక్షన్ హాల్ సమీపంలోని మూలమలుపు వద్ద అదుపుతప్పి రోడ్డు పక్కన విద్యుత్ పోల్‌కు ఢీకొని అక్కడికక్కడే మృతిచెందాడు. మృతుడికి భార్య రాధిక, రెండేళ్ల కొడుకు రిషివర్దన్ ఉన్నారు. పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

రోడ్డు భద్రత నియమాలు పాటించాలి



వాహనదారులకు అవగాహన కల్పిస్తున్న వంశీధర్, తదితరులు

బోయినపల్లి: వాహనదారులు రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని మోటారు వాహన తనిఖీ అధికారి జి. వంశీధర్ పేర్కొన్నారు. మండలకేంద్రంలో రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా ఎస్సై దూలం పృథ్వీధర్ గౌడ్‌తో కలిసి బుధవారం వాహనదారులకు అవగాహన కల్పించారు. మైనర్లు వాహనాలు నడపవద్దని సూచించారు. కారులో ఉన్నవారు సీటుబెల్ట్ ధరించాలని, ద్విచక్రవాహనదారులు హెల్మెట్ ధరించాలని కోరారు. ఈ సందర్భంగా వాహనాలకు రోడ్డు భద్రతా స్టిక్కర్లు అంటించారు. కార్యక్రమంలో సహాయ మోటార్ వాహనాల తనిఖీ అధికారి పృథ్వీరాజ్ వర్మ, పీసీ ప్రశాంత్, ఆటో యూనియన్ అధ్యక్షుడు పెగ్గెర్ల సురేశ్ తదితరులు ఉన్నారు.

మల్కపేట ప్రాజెక్ట్‌తో భూములు సస్యశ్యామలం



మాట్లాడుతున్న నాయకులు

కోనరావుపేట: మల్కపేట ప్రాజెక్ట్‌తో భూములు సస్యశ్యామలంగా మారనున్నాయని కాంగ్రెస్ అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ పాషా, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు కేతిరెడ్డి జగన్మోహన్‌రెడ్డి అన్నారు. బుధవారం మల్కపేట ప్రాజెక్ట్‌ను నాయకులు బుధవారం సందర్శించారు. ఈ ప్రాంత రైతులు ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌ను ప్రాజెక్ట్‌ను నింపాలని కోరగా వెంటనే స్పందించిన ఎమ్మెల్యే ఇరిగేషన్ అధికారులను ఆదేశించారన్నారు. రైతులు కోరగానే స్పందించిన ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఏఎంసీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య, వైస్ చైర్మన్ ప్రభాకర్, డైరెక్టర్లు మాందాల లింభయ్య, బొశెట్టి నాగరాజు, నాయిని ప్రభాకర్‌రెడ్డి, వెంగళ వెంకన్న, అప్పాల భూషణం ప్రభాకర్, వాల్యా, అజీం, నాయకులు చేపూరి గంగాధర్, నందుగౌడ్, రవీందర్, దేవరాజు, శ్రీనివాస్, శ్రీధర్, సత్యం, మాజీ జెడ్పీటీసీ గొట్టె రుక్మిణి, సదానందం, తదితరులు ఉన్నారు.

సీసీరోడ్డు పనులకు భూమిపూజ



భూమిపూజ చేస్తున్న స్వరూప

తంగళ్లపల్లి: మండలంలోని పలు అభివృద్ధి కార్యక్రమాల్లో సిరిసిల్ల ఏఎంసీ చైర్‌పర్సన్ వెలుముల స్వరూప తిరుపతి రెడ్డి బుధవారం పాల్గొన్నారు. మండలకేంద్రంలోని బాబాజీ కాలనీలో ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో నిర్మించే సీసీరోడ్డు పనులకు భూమిపూజ చేశారు. అనంతరం వివేకనంద కాలనీ, రెడ్డి కాలనీలో ఎస్‌డీఎఫ్ నిధులతో ఏర్పాటుచేసిన హైమాస్ట్ లైట్లను ప్రారంభించారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ప్రవీణ్ జే టోని, ఏఎంసీ వైస్ చైర్మన్ నేరెళ్ల నర్సింగం గౌడ్, డైరెక్టర్ శైలజ, నాయకులు వైద్య శివప్రసాద్, లింగాల భూపతి, ఆసాని సత్యనారాయణ, పెద్దూరి తిరుపతి, హారికా రెడ్డి, సుద్దాల కరుణాకర్, పాల్గొన్నారు.

జిలెటిన్ స్టిక్స్‌తో పేలుళ్లు

- ఇద్దరిపై కేసు

ఎల్లారెడ్డిపేట: మండలంలోని వెంకటాపూర్ శివారులోని ప్రభుత్వ భూముల్లో బుధవారం పేలుడు పదార్థాలు ఉపయోగించి బండరాళ్లను పగులగొడుతున్న ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై రమాకాంత్ తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాలు. సిరిసిల్ల మండలం చిన్నబోనాలకు చెందిన ఒర్సు బంగారయ్య, బసంత్‌నగర్ మండలం బొంపల్లికి చెందిన ఒకరి వద్ద జిలెటిన్ స్టిక్స్, డిటోనేటర్లు కొని ట్రాక్టర్‌తో వెంకటాపూర్ శివారులోని ప్రభుత్వ భూమిలో అక్రమంగా బండరాళ్లను పగులగొట్టారు. ఈ విషయం తెలుసుకున్న తహసీల్దార్ రామచంద్రం తన సిబ్బందిని పంపించగా.. వారు కంప్రెషర్ ట్రాక్టర్, బైండింగ్ వైర్, డ్రిల్లింగ్ మెషిన్, పవర్ బ్యాటరీ, కేబుళ్లను స్వాధీనం చేసుకున్నారు. బంగారయ్యతోపాటు సామగ్రి విక్రయించిన వ్యక్తిపై కేసు నమోదు చేశారు.

సంక్షిప్త వార్తలు

● మాఘ అమావాస్య జాతరపై నేడు సమావేశం

కోనరావుపేట : మామిడిపల్లి లో మాఘ అమావాస్య జాతర ఏర్పాట్లుపై బుధవారం సమీక్ష సమావేశం నిర్వహిస్తున్నామని ఆలయ ఇన్‌చార్జి నరేందర్ తెలిపారు. మామిడిపల్లి శ్రీ సీతారామస్వామి ఆలయ ఆవరణలో ఈనెల 29 న జరిగే మాఘమాస్య జాతర ఏర్పాట్ల నిర్వహణ పై సమావేశాన్ని బుధవారం ఉదయం 10 గంటలకు నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమానికి ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, వేములవాడ ఆలయ ఈవో, ఇతర అధికారులు హాజరు అవుతున్నారన్నారు. అన్నిశాఖల అధికారులు హాజరుకావాలని కోరారు

● మైనారిటీ శాఖ అధికారిని తొలగించాలి

సిరిసిల్లకల్చరల్: జిల్లా మైనారిటీ అభివృద్ధి శాఖలో విధులు నిర్వహిస్తున్న సర్వర్‌ను తొలగించాలని జానో జాగో సంఘం నేతలు కోరారు. ఈ మేరకు మైనార్టీ సంక్షేమ శాఖ డైరెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. సంఘం అధ్యక్షుడు సయ్యద్ నిసార్ అహ్మద్, కేంద్ర కమిటీ సభ్యుడు మెహరాజ్ మాట్లాడుతూ సర్వర్‌పైన ఆరోపణలున్నాయన్నారు. పూర్తి వివరాలను డైరెక్టర్‌కు తెలిపామని, విచారణ జరుపుతామని హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు. సయ్యద్ చోటేమియా, ఇమామ్, మౌలానా, సయ్యద్ జహంగీర్ సదర్, మున్నా అల్తాఫ్, సలాం, షఫ్టక్ షరీఫ్ ఖాసిం తదితరులు పాల్గొన్నారు.

● సైబర్ నేరాలపై అవగాహన

గంభీరావుపేట: మండలకేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం విద్యార్థులకు సైబర్ నేరాలపై పోలీసులు అవగాహన కల్పించారు. ఎస్సై శ్రీకాంత్ ఆధ్వర్యంలో పోలీసులు సైబర్ క్రైమ్‌ల నియంత్రణ, టోల్‌ఫ్రీ నంబర్ 1930, తదితర అంశాలపై వివరించారు.

● ఆలయ అధికారి అరెస్టుకు రంగం సిద్ధం?

వేములవాడ: రాజన్న ఆలయంలో పనిచేసి ఇటీవల బదిలీపై మరో దేవస్థానానికి వెళ్లిన ఓ అధికారి గతంలో నకిలీ సర్టిఫికెట్లు సమర్పించి అడ్డదారిలో ప్రమోషన్లు పొందిన దానిపై విచారణ పూర్తయి అరెస్టుకు రంగం సిద్ధం చేస్తున్నట్లు ఆలయ ఉద్యోగ వర్గాలు చర్చించుకుంటున్నాయి. ఆలయంలో పనిచేసిన మరికొందరు ఉద్యోగులు సరైన సర్టిఫికెట్లు సమర్పించలేదని, వాటిపై విచారణ పూర్తిచేసిన అనంతరం చర్యలు తప్పవని చర్చించుకుంటున్నారు.

● ప్రత్యేక పూజలు

ఎల్లారెడ్డిపేట: మండలకేంద్రంలోని శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా బుధవారం మహిళలు గోదమ్మ– గోవిందులకు ఘనంగా మంగళ శాసనముల పూజలు నిర్వహించారు. కాత్యాయని వ్రతంలో భాగంగా తిరుప్పావై 24వ పాశురంలో మహిళలు మంగళ హారతులతో

● ఎంఈవోకు వినతి

ముస్తాబాద్: మండల కేంద్రంలో ప్రైవేటు స్కూళ్ల యజమాన్యాలను నియంత్రించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కుర్ర రాకేశ్ ఎంఈవోకు బుధవారం వినతిపత్రం అందజేశారు. కొన్ని పాఠశాలలు స్కూల్ బస్‌లను ఇష్టారాజ్యంగా ఓవర్ స్పీడ్‌తో వేళ్తున్నాయన్నారు. ఓవర్‌లోడుతో వెళ్తున్న బస్సులపై చర్యలు తీసుకోవాలన్నారు. దీంతో విద్యార్థులు, తల్లిదండ్రులు ఆందోళనకు గురవుతున్నారన్నారు. నిబంధనలు పాటించని స్కూళ్లపై చర్యలు తీసుకోవాలని కోరామని రాకేశ్ తెలిపారు.

● మడేలేశ్వర ఆలయంలో చోరీ

ముస్తాబాద్: మండలకేంద్రంలోని మడేలేశ్వర ఆలయంలో గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి పాల్పడ్డారు. బుధవారం అర్చకుడు ఆలయానికి వెళ్లేసరికి తలుపులు పగులకొట్టి ఉండడంతో పోలీసులకు సమాచారం అందించారు. ఆలయంలో అమ్మవారి విగ్రహంపై ఉన్న బంగారు పుస్తె, వెండి మట్టెలు, కళ్లను దొంగలు ఎత్తుకెళ్లినట్లు గుర్తించారు. ఇతర ఇత్తడి పూజ సామగ్రిని ఎత్తుకెళ్లారని రజక సంఘం నాయకుడు శెరయ్య పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఎస్సై గణేశ్ ఘటన స్థలాన్ని పరిశీలించి విచారణ చేపట్టారు.

● క్షీరాభిషేకం

గంభీరావుపేట: మండలకేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఫ్లెక్సీని గుర్తు తెలియని వ్యక్తులు చించివేశారు. దీనిపై ఎమ్మార్పీఎస్ నాయకులు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. బుధవారం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్ తిరుపతి, కో కన్వనర్ మిద్దె సత్యనారాయణ, ఇరిగి సందీప్, బాలరాజు, జగన్, నరేశ్, గణేశ్, కల్యాణ్, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

● అడవిపందుల దాడిలో పంట ధ్వంసం

వీర్నపల్లి: మండలకేంద్రంలో పంటలను అడవి పందులు ధంసం చేస్తున్నాయి. గ్రామానికి చెందిన బోయిని నర్సయ్య అనే రైతు పొలంలో అడవిపందులు దాడి చేశాయి. ఈ సందర్భంగా నర్సయ్య మాట్లాడుతూ సుమారు 20 గుంటలకు పైగా వరిపంటను అడవిపందులు ధ్వంసం చేశాయని, రూ.10వేల వరకు నష్టం వాటిల్లిందని, అధికారులు నష్ట పరిహారం అందేలా చూడాలని కోరుతున్నాడు.

● పేదలకు ఆర్థిక భరోసా సీఎంఆర్ఎఫ్

కోనరావుపేట: మండలం సుద్దాలలో సీఎం సహాయ నిధినుంచి ఎర్రవెల్లి రాములుకు మంజూరైన రూ. 18 వేల విలువైన చెక్కును బుధవారం కాంగ్రెస్ నాయకులు అందజేశారు. పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు సంజీవ్. మాజీ సర్పంచ్ తదితరులున్నారు.